## దత్తాత్రేయ దేవాలయంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు




జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 12 ( పామిడి) దత్తాత్రేయ దేవాలయం నందు ఉన్న కార్య సిద్ధి శ్రీ ఆంజనేయ స్వామి వారికి ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు నిర్వహించారు.

దత్తాత్రేయ దేవాలయం నందు అంజనేయస్వామి వారికి అలంకరణం చేసి ప్రత్యేక పూజలు,అభిషేకం చేశారు. అష్టోత్తరపూజలు,హనుమాన్చాలీసా పారాయణం చేశారు. భక్తులుఅధిక సంఖ్యలో హాజరై స్వామిని దర్శించుకున్నారు.

అన్నదాతగా విశ్వనాథం శ్రీనివాసులు ప్యాపిలి శ్రీను మరియు రాధా మాధవిలత,పామిడి యూనియన్ బ్యాంక్, మేనేజర్ ఈ కార్యక్రమాల్లో కార్యదర్శి ఎం.హెచ్ లక్ష్మీ నారాయణ రెడ్డి,సమన్వయకర్త ఎన్ ఎస్ ఎం శ్రీధర్ కార్యవర్గసభ్యులు, శ్రీరాములు ఆలయఅర్చకులు, ఎం.అమరేంద్ర స్వామి తదితరులు స్వామి వారిని దర్శించుకున్నారు.

## వైసీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కుమ్మతి హనుమంతరెడ్డి



జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 12,అనంతపురం, : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కుమ్మతి హనుమంతరెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండలం నారాయణపురం గ్రామానికి చెందిన హనుమంతరెడ్డి గతంలో ఉమ్మడి అనంతపురం జిల్లా విద్యార్థి విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శిగా పని చేశారు. ఆ తర్వాత విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పని చేశారు. తాజాగా మరోసారి ఆయన్ను విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించారు. తనపై నమ్మకం ఉంచి నియమించినందుకు వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్రెడ్డి, వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి, ఉరవకొండ నియోజకవర్గ సమన్వయకర్త వై.విశ్వేశ్వరరెడ్డిలకు కుమ్మతి హనుమంతరెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థి సమస్యలపై పోరాటం చేస్తామని పేర్కొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram